36)వరాళి/కాంభోజి

ప॥ ఇప్పుడిటు విభుబాసి యింతలోననె నేడు। తప్పు లోపలి తప్పు దైవమా చెలికి॥

చ॥ నగవు లోపలి యలపు నంపైన పొలయలుక। పగటు లోపలి వెరగు పచ్చివేడి।
మొగము కాంతుల మెఱపు ముంచు నలుకల చెదరు। పగలు చీకట్లాయె బాపురా చెలికి॥

**************************************************************************************************************



**************************************************************************************************************

చ॥ బలిమి లోపలి భయము పలుకుదేనెల కనరు। చెలిమి లోపలి చేదు చింత చెలికి।
బలుపు కుచములలోని బట్టబయలగు నడుము। కలిమి లోపలి లేమి కట కటా చెలికి॥

చ॥ నిడుపు లోపలి కురుచ నీడ లోపలి యెండ। వడి మంచి తరువు వడువని తమకము।
కడు వేంకటేశ్వరుని కౌగిటను పరవశము। మడుగు లోపలి మైల మాన దీచెలికి॥